ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 142 | పేజీలు: 5 | వెల: రూ.3/- | మంగళవారం 2 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## హరీశ్‌రావు, సంతోష్ వల్లే

# కేసీఆర్‌కు అవినీతి మరక

### ఎమ్మెల్సీ కవిత

**కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని నిర్ణయించిన ప్రభుత్వం**

**స్పందించిన ఎమ్మెల్సీ కవిత**

**కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్ల ఆయనకు చెడ్డపేరని వ్యాఖ్య**







హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాళేశ్వరంలో చిన్న భాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్టు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆమె స్పందించారు. ఎవరి వల్ల, ఎందుకోసం మాజీ సీఎం కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందో గుర్తించాలని ఆమె సూచించారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్ల ఆయనకు చెడ్డపేరు వచ్చిందని అన్నారు. కాళేశ్వరం విషయంలో ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ..మిగతా 2లో



### సీబీఐ విచారణ

# జరపకుండా ఆపలేం

**హైకోర్టులో మరోమారు కేసీఆర్ చుక్కెదురు**

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం)

హైకోర్టులో కేసీఆర్,హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది. కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు . కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలని కోరారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా ..మిగతా 2లో

# సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే మన ప్రతిష్ట పెరుగుతుంది

**సీఎం రేవంత్ రెడ్డి**

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డితో రేవంత్ భేటీ**

**ఎంపీలు ఆత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని కోరిన ముఖ్యమంత్రి**

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం)

జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే మన ప్రతిష్ట ఢిల్లీ స్థాయిలో పెరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇండీ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డితో రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్‌డీఏ కూటమికి బలమైన సవాల్ విసిరాం : జాతీయ స్థాయిలో తెలుగు ప్రజల ఉనికి ప్రమాదంలో పడిందని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండీ కూటమి ఆలోచనను జస్టిస్ ..మిగతా 2లో



## భారత్, రష్యాలది

# బలమైన స్నేహం

**పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**

**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం)

ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు ..మిగతా 2లో

## బీసీ బిల్లుకు

# ఆమోదం తెలపండి

**మంత్రి పొన్నం నేతృత్వంలో గవర్నర్‌కు అఖిలపక్షం వినతి**



హైదరాబాద్ సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం)

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్



## ఓట్ల చోరీపై

# హైడ్రోజన్ బాంబు

**దేశానికి మోదీ మొహాన్ని చూపించలేరు: రాహుల్ గాంధీ**

**త్వరలో సమాచారాన్ని విడుదల చేస్తాం**

**అందుకు బీజేపీ సిద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీ వ్యాఖ్య**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం)

ఓట్ల చోరీకి సంబంధించి త్వరలోనే హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారాన్ని తమ పార్టీ విడుదల చేయబోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వెల్లడించారు. ఆ సమాచారాన్ని తాము విడుదల చేశాక ప్రధానమంత్రి ..మిగతా 2లో

# హరీశ్‌రావు, సంతోష్ వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక

**మొదటి పేజీ తరువాయి...**

పాత్ర లేదా అని కవిత ప్రశ్నించారు.

మాజీ ఎంపీ సంతోష్ కుమార్, హరీశ్‌రావు, మేఘా ఇంజినీరింగ్ వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందని కవిత ఆరోపించారు. కేసీఆర్ జనం కోసం పనిచేస్తే వాళ్లు సొంత ఆస్తులు పెంపు కోసం పని చేశారని ఆమె మండిపడ్డారు. హరీశ్‌రావు, సంతోష్ తనపై ఎన్నో సార్లు కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా ఏం మాట్లాడినా నోరు మెదపలేదని, కానీ ఈరోజు కేసీఆర్ బిడ్డగా ఎంతో బాధపడుతున్నట్లు తెలిపారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని కవిత విమర్శించారు.

రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు, సంతోష్ మధ్య లోపాయకారి ఒప్పందం ఉందని విమర్శించారు. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ ఏమీ అనరని, తన తండ్రిపైనే బాణం వేస్తారని అన్నారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏమిటీ? లేకపోతే ఏంటీ? కేసీఆర్ దాకా వచ్చాక పార్టీ ఉంటే ఏంటి? పోతే ఏంటీ? ప్రశ్నించారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిందని అన్నారు. తన లేఖ బయటకు వచ్చినా తాను ఎవరి పేర్లు బయటపెట్టలేదని స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి ప్రిప్లాన్‌డ్‌గా సీబీఐ పేరు చెప్పారని, తాము కచ్చితంగా నిజాం బాటలోనే నడుస్తామని అన్నారు. నిజాం కట్టిన నిజాంసాగర్ నీళ్లే కదా మనం తాగుతున్నామని, కేసీఆర్‌పై సీబీఐ విచారణకు కారణం హరీశ్‌రావు, సంతోష్ అని విమర్శించారు. ఈ వయసులో కేసీఆర్ సీబీఐ విచారణ ఎందుకు ఎదుర్కోవాలని ప్రశ్నించారు. హరీశ్‌రావు, సంతోష్



తనపై ఎన్ని కుట్రలు చేసినా భరించానని, తనపై వ్యక్తిగతంగా దాడులు చేసినా వాళ్ల పేర్లు ఎప్పుడూ చెప్పలేదని, తన మాటల వల్ల బీఆర్ఎస్ శ్రేణులకు కోపం రావొచ్చని తెలిపారు. అప్పుడప్పుడూ వాస్తవాలు మాట్లాడుకుని మందు తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. కేసీఆర్ రాజకీయాల్లో ఇన్నేళ్లు ఉన్నా ఆస్తులు సంపాదించుకోలేదని, డబ్బులపై కేసీఆర్‌కు ఏనాడు ఆశ లేదని పేర్కొన్నారు.

కాళేశ్వరంలో పనిచేసిన ముగ్గురు ఇంజినీర్ల వద్ద వందలకోట్ల సంపద ఉందని, కాళేశ్వరం ఇంజినీర్ల ఆస్తులపై ఎందుకు విచారణ జరిపించట్లేదని, ఏసీబీకి చిక్కిన ఇంజినీర్ల వెనుక ఎవరున్నారో ఎందుకు విచారణ చేయట్లేదని కవిత నిలదీశారు. బీఆర్ఎస్‌ను ఇబ్బందులకు గురిచేసిన అవినీతి అనకొండలను ఉపేక్షించొద్దని కోరారు. హరీశ్‌రావు, స వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారని, కాపాడుతున్నారని, వాళ్ల మీడియా బ్యాచ్ రేపట్నుంచి తనపై దుష్ప్రచారం చే సోషల్ మీడియాలో తనపై నరకం చూపిస్తున్నారని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు కేసీఆర్ మహానాయకుడు అని దేశవ్యాప్త పేరు ఉందని, రేప కేసీఆర్ పేరు చెబితే సీబీఐ పేరు కూడా వినిపిస్త పెద్దసార్ వద్దకు వచ్చాక కాంప్రమైజ్ అయ్యే పరిస్థి ఉండదని స్పష్టం చేశారు. తనని రేవంత్‌రెడ్డి, బీజేపీ, బండి సంజయ్ నడిపిస్తున్నారని రేపట్నుంచి అంటారని జోస్యం చెప్పారు. తాను కేసీఆర్ బిడ్డను బద్దార్ ఒకరు నడిపిస్తే నడిచే వ్యక్తిని కాదని వెల్లడించారు.



వాట్సప్ గ్రూప్‌ల నుంచి కవిత పీఆర్‌వో తొలగింపు : బీఆర్ఎస్ అధికారిక వాట్సప్ గ్రూప్‌ల నుంచి కవిత పీఆర్‌వోను ఆ పార్టీ తొలగించింది. కవిత ప్రెస్‌నోట్, వీడియో క్లిప్పులను సైతం వాట్సప్ గ్రూప్‌ల నుంచి తొలగించింది. అంతేకాకుండా హరీశ్‌రావు, సంతోష్‌కు వ్యతిరేకంగా ఉన్న వ్యాఖ్యల సారాంశాన్ని కూడా బీఆర్ఎస్ డిలీట్ చేసింది.

ఆధారాలతో సహా తిప్పికొట్టారు : అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై నిన్న మాట్లాడిన హరీశ్‌రావుకు మద్దతుగా బీఆర్ఎస్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇది ఆరడుగుల బుల్లెట్టు అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చింది. సింహం సింగిల్‌గానే వస్తుందంటూ హరీశ్‌రావును ఉద్దేశించి పోస్టు చేసింది. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రచారాన్ని ఆధారాలతో సహా తిప్పికొట్టారని తెలిపింది.



### సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే

## మన ప్రతిష్ట పెరుగుతుంది

**మొదటి పేజీ తరువాయి...**

సుదర్శన్‌రెడ్డి గౌరవించి ఎన్నికల బరిలో నిలిచారని, సుదర్శన్‌రెడ్డి ఎన్నికల బరిలో నిలవడంతో ఎన్‌డీఏ కూటమికి బలమైన సవాల్ విసిరామని స్పష్టం చేశారు. ధన్‌ఖడ్ రాజీనామా అందరికీ ఆశ్చర్యం కలిగించింది : రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఎన్‌డీఏ కూటమి యత్నమని, రాజ్యాంగాన్ని పరిరక్షించి పేదలకు రిజర్వేషన్లు పెంచాలనేది ఇండీ కూటమి యత్నమని సీఎం తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఇండీ కూటమి ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఇటీవల ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా అందరినీ ఆశ్చర్యం కలిగించిందని, ఉపరాష్ట్రపతి రాజీనామాకు ఒత్తిడి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ తరుణంలో ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడిందని, రాజ్యాంగం మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతో ఎన్‌డీఏ అభ్యర్థిని నిలిపారని ఆరోపించారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలు ఎప్పుడైనా మాట్లాడవచ్చని అన్నారు. ఎంపీలు ఆత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలి : తెలుగు వ్యక్తి రాజ్యాంగ నిపుణుడికి ఒక అవకాశం వచ్చిందని, తెలుగు వారి గౌరవం, ప్రతిష్ట పెంపొందించేందుకు అభ్యర్థిని నిలిపామని, రాజకీయాలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి అండగా నిలబడాలని కోరారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, అసదుద్దీన్‌కు విజ్ఞప్తి చేస్తున్నానని, ఎంపీలు ఆత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని కోరుతున్నానని అన్నారు.



## భారత్, రష్యాలది బలమైన స్నేహం

**మొదటి పేజీ తరువాయి...**

అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## సెప్టెంబర్ 1 తర్వాత కూడా అభ్యంతరాలు స్వీకరిస్తాం: ఈసీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం)

బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పుల దరఖాస్తులను సెప్టెంబర్ 1 తేదీ తర్వాత కూడా తీసుకుంటామని ఈసీ వెల్లడించింది. అయితే వాటిని ఓటర్ జాబితా ఖరారైన తర్వాతే పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీంకోర్టుకు తెలిపింది. అభ్యంతరాలకు గడువును పొడిగించడం వల్ల ఓటర్ తుది జాబితా రూపకల్పనపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఓటర్ జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను స్వీకరించేందుకు సెప్టెంబర్ ఒకటి వరకు ఉన్న డైడ్‌లైన్‌ను పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే, సెప్టెంబర్ 30 తర్వాత కూడా ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకు ఎన్నికల సంఘం తెలిపింది. ఇప్పటివరకూ %హా×=%పై అభ్యంతరం తెలుపుతూ ఆర్జేడీ 10 దరఖాస్తులు మాత్రమే సమర్పించిందని సుప్రీంకోర్టుకు ఈసీ వివరించింది.

### బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీకి ఆదేశాలు

ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జ్యోమలా బాగ్చితో కూడిన ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. %హా×=%ను విశ్వాసానికి సంబంధించిన సమస్యగా అభివర్ణించింది. దీనిపై వస్తున్న వాదనలు, అభ్యంతరాలను ఓటర్లు, రాజకీయ పార్టీలు నివృత్తి చేసుకునేందుకు పారాలీగల్ వాలంటీర్లను నియమించాలని బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీని ఆదేశించింది. దీనిపై రహస్య నివేదికలను జిల్లా జడ్జీలకు సమర్పించాలని పారాలీగల్ వాలంటీర్లకు ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. వాటిని ఈనెల 8న పరిశీలిస్తామని తెలిపింది.

### సెప్టెంబర్ 1 వరకు డెడ్‌లైన్ పెట్టిన ఈసీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదా జాబితాను ఆగస్టు 1న ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీనిని ప్రధాన రాజకీయ పార్టీలకు అందించడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో పెట్టింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని పేర్కొంది.

### '89 లక్షల ఫిర్యాదులను ఈసీ తిరస్కరించింది'

మరోవైపు బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అవకతవకలపై తమ పార్టీకి చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల సంఘానికి 89 లక్షల ఫిర్యాదులు సమర్పించారని సీనియర్ నాయకుడు పవన్ ఖేడా చెప్పారు. అయితే వాటన్నింటినీ ఈసీ తిరస్కరించిందని తెలిపారు. %హా×=% ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరగడంతో ఈసీ ఉద్దేశాలపై తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. బిహార్‌లో %హా×=% ప్రక్రియ మరోసారి నిర్వహించాలని డిమాండ్ చేశారు. 90వేల 540 బూత్‌ల నుంచి 65 లక్షల మంది బిహార్ ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారని తెలిపారు. ఒక్క ఓటరుకు రెండు ఎపిక్ నంబర్లు కేటాయించినా కేసులు చాలా ఉన్నాయని అన్నారు. అయితే, ఓటర్ల తొలగింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇప్పటి వరకు కాంగ్రెస్ నుంచి ఒక ఫిర్యాదూ రాలేదని బిహార్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం పేర్కొంది.

## సీబీఐ విచారణ జరపకుండా ఆపలేం

**మొదటి పేజీ తరువాయి...**



వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు- సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హమైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో సోమవారం అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు- వెల్లడిరచారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.



### నేడు ఏపీ డిప్యూటీ సీఎం

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, సెప్టెంబర్ 1(ప్రభాత ఉదయం) డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా స్పెషల్ సాంగ్ ను స్వామి నాయుడు ఆవిష్కరించారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో సెప్టెంబర్ 2న ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పగడం చిన్న శేషన్న రచన నిర్మాత స్పెషల్ సాంగ్ "ఫల ఫలపల మా పగిడ్యాల పల బలబలబల మా పవనన్న బల పులి పులిరా మా పవనన్న పులిరా" అనే సాంగ్ ను జోగులాంబ గద్వాల జిల్లా మెగాఫ్యాన్స్ అధ్యక్షులు బోయ జమ్మన్న అధర్వంలో స్వామి నాయుడు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి చెల్లెలు మాదవి లత సాంగ్ ను చూసి చిన్న శేషన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల చోరీపై హైడ్రోజన్ బాంబు

**మొదటి పేజీ తరువాయి...**



నరేంద్రమోదీ ఇక తన మొహాన్ని దేశానికి చూపించలేరన్నారు. హైడ్రోజన్ బాంబు అనేది ఆటమ్ బాంబు కంటే పెద్దదని, దాన్ని ఎదుర్కొనేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఓట్ల చోరీతో ముడిపడిన వాస్తవాలను దేశ ప్రజలు తెలుసుకోబోతున్నారని రాహుల్ గాంధీ చెప్పారు. సోమవారం బిహార్‌లోని పాట్నాలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సమావేశంలో ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## శాసనమండలిలో బీఆర్ఎస్ ఆందోళన

**మొదటి పేజీ తరువాయి...**

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఇవ్వడాన్ని నిరసరగా శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన నిర్వహిస్తున్నారు. ఛైర్మన్ పోడియాన్ని ముట్టడిరచిన ఎమ్మెల్సీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తున్నారు. మండలి కార్యకలాపాలను అడ్డుకున్నారు. తెలంగాణ నినాదాలతో మండలిని హోరెత్తించారు. కాళేశ్వరం నివేదిక ప్రతులను చించి ఛైర్మన్‌పైకి విసిరి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌కు సీబీఐ వద్దు, రేవంత్‌కు సీబీఐ ముద్దు, రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా.. సిగ్గుసిగ్గు, బడేభాయ్.. చోటేభాయ్ ఏక్ హై.. కాళేశ్వరం రిపోర్ట్ ఫేక్ హై, వియ్ వాంట్ జస్టిస్ అంటూ అంటూ నినాదాలు చేసారు.

## బీసీ బిల్లుకు ఆమోదం తెలపండి

**మొదటి పేజీ తరువాయి...**

మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పార్టీలు మారుడు తప్ప.. అభివృద్ధి మీద వీళ్లకు ధ్యాసేది?


నిరసన ర్యాలీలో మాట్లాడుతున్న ఎంపీడీకే అరుణ


ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు కార్యకర్తలు


సమస్యలపై కలెక్టర్ సంతోష్ కు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీడీకే అరుణ

**గద్వాల అభివృద్ధిపై బీజేపీ నిరసన ర్యాలీలో ఎంపీ డీకే.అరుణ సెటైర్లు**

**పదేళ్లలో నేతలు బాగుపడ్డారు తప్పితే.. నడిగడ్డ అభివృద్ధి కోసం ఆలోచించలేదు**

**అందుకే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉ న్నట్లుంది**

**గద్వాల జిల్లాలోని ప్రజా సమస్యలపై బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**

**పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణ, రాష్ట్ర అధికార ప్రతినిధి, గద్వాల జిల్లా ఎన్నికల ఇఛార్జ్ వీరేంద్ర గౌడ్, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, జనరల్ సెక్రటరి స్నిగ్ధా రెడ్డి, పార్టీ జిల్లా ముఖ్య నాయకులు.**

**గ్రాండ్ సక్సెస్**

**పార్టీ జిల్లా కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ 400లకు పైగా బైక్ లతో ర్యాలీ**

**పెద్ద సంఖ్యలో వందలాదిగా పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

**జై బీజేపీ, దొంగల రాజ్యం దోపిడి రాజ్యం నినాదాలతో మర్మోగిన గద్వాల టౌన్**

**కలెక్టర్ కార్యాలయం ముందు బైటయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదలు**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1(ప్రభాత ఉదయం)- జిల్లా బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ బి జె పి సంతోష్ కు 20 ప్రధాన ప్రజా సమస్యలతో కూడిన ఎంపీ డీకే. అరుణ, జిల్లా బీజేపీ ముఖ్య నాయకులు వినతి పత్రం అందజేశారు.

ర్యాలీ సాగిందిలా..- జిల్లా పార్టీ ఆఫీస్ నుంచి గాంధీ చౌక్, పాతబస్టాండ్, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, రైల్వే బ్రిడ్జి మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ

కామెంట్స్

ద్యాసంతా దోచుదుమీదనే- ఇక్కడున్న ప్రజాప్రతినిధులకు కండువాల మీదున్న శ్రద్ధ.. అభివృద్ధి మీద లేదు- ఆయన ఎప్పుడు ఎ పార్టీలో ఉంటాదో ఎవరికి తెలియదు

- అభివృద్ధి కోసమట కాంగ్రెస్ లో చేరడట మరీ గతంలో అధికార పార్టీలో ఉంది ఏం చేసాడో చెప్పాలి - అధికారం ఎ పార్టీలో ఉంటే ఆ పార్టీలో ఆయానుండాలా..? అందుకే ఇప్పటికి జనాలకు తెలియడం లేదన్నారు.- ఒకసారి బి ఆర్ ఎస్ అంటాడు.. ఇంకోసారి కాంగ్రెస్ అంటాడు.. ఇప్పుడు ఎటు గాకుండా మధ్యలో ఊగిసలాడుతున్నాడు - ఇక్కడ గెలిచి కాంగ్రెస్, %ఎతీం% నేతలు బాగుపడ్డారు తప్పితే నాది గడ్డ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు.

**ఏది అభివృద్ధి..?**

- తుమ్మిళ్ల, నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల, ఆర్డీఎస్ ప్రాజెక్ట్ ఇంకా ఎందుకు పూర్తి చేయలేదన్నారు. ర్యాలంపాడు, జూరాల ప్రాజెక్ట్ లేకేజీల సమస్య ఎందుకు సరి చేయలేదు. ఉమ్మడి గద్వాల జిల్లాలో నేను ఎమ్మెల్యే ఉన్నపుడు వేసిన రోడ్లు తప్పితే మీరెక్కడ రోడ్లు వేశారు. పిల్లిగుండ్ల కాలనీలో నేటి తాగు నీరు ఇవ్వలేని దౌర్భాగ్యంలో ఇక్కడ పాలకులు ఉన్నారు. జూరాలకు అప్రోచ్ బ్రిడ్జి కోసం నేను మంత్రిగా ఉండగా ప్రపోజ్ చేసినా నేటికీ కట్టలేదు.. రీసెంట్ గా ఎదో ప్రకటన చేసినట్లున్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తోనే %ఖ% అప్రోచ్ బ్రిడ్జి పూర్తి చేయించాలన్నారు. పాలమూరు ఎత్తిపోతల అప్రోచ్ జూరాలనుంచే తీసుకోవాలి.. ఎందుకు %ఖ% దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. వ్యవసాయ కాలువల్లో తట్టేడు మాతయి తీయలేదన్నారు. కళావలన్నీ మీటవేసిన పట్టించుకు నాధుడే లేదు - గద్వాల రోడ్డు గతుకుల మాయం అయినా ఈ నేతలకు పట్టదా..?

దృష్టి అంతా దోచుడి మీదనే- ఎక్కడ మనకు మిగులితాయి అన్న యావలో ఒక్కడి నేతలు వ్యవహారిస్తున్నారు - ఇచ్చిన హామీలు మరిచిపోయి నేను చేసిన పనులను కూడా వారే చేసాము అన్నట్లు బిల్డప్ ఇస్తున్నారు.

**- కొంచమైనా సిగ్గుండాలి కదా అందుకే ర్యాలీ**

- ప్రశ్నించే టోళ్లు లేకనే ఇక్కడున్న నేతలు ఇలా తయారవుతున్నారు- బీజేపీ ఆధ్వర్యంలో ఇకపై ఎక్కడికక్కడ ప్రశ్నిస్తాం మన్నారు.- రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఇవాళ జిల్లాలోని ప్రజా సమస్యలపై ఈ నిరసన ర్యాలీ చేపట్టాం

- ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**కోర్టుకు నిర్మాణంలో రాజకీయమా..?**

- గద్వాల పట్టాణంలో ఉండాల్సిన కోర్టును రియల్టర్ల కోసం వేరే చోటికి మారుస్తారా , కోర్టు అనంతపురం రోడ్డుకు మారిస్తే వాళ్ళ భూముల రేట్లు పెరుగుతాయంట , సిద్దాంతి కుంట లో ప్రభుత్వ భూమి ఉంటే.. లేదని లిగేషన్, టెక్నీకల్ సాకులతో రాజకీయం చేస్తున్నారు, లాయర్లను మనోభావాలు గౌరవించాలి పాతగా కోర్టు ఉన్న చోటే కొత్త కోర్టు భవనం నిర్మించి ఇవ్వాలి, స్థానికుల ప్రజలకు కోర్టు అదుబాటులోనుండేలా చూడాలి, ఎక్కడో అడవుల్లో ఉంటే బాధితులు ఇబ్బందులు పడతారు

**కాంగ్రెస్ కు సంస్కారానికి నిదర్శనం**

- కాంగ్రెస్ ఈ దేశంలో నీతి మాలిన రాజకీయాలు చేస్తోందన్నారు. ఇప్పటికే విదేశాలకు వెలికి రాహుళ గాంధీ ఈదేశాన్ని, ప్రధాని మోడీని తక్కువ చేసి మాట్లాడుతారు - ఇప్పుడు ఇంకాస్త దిగజారి ప్రధాని మోదీ తల్లి గురించి తప్పుడు కూతలు కూయడం సిగ్గు చేటు అన్నారు. ప్రదాని మోదీ తల్లి (మాతృ మూర్తి) గురించి రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడాన్ని మహిళల అందరి తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, మహిళా మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, రాష్ట్ర మహిళా మోర్చా ఉ పాధ్యక్షురాలు బండల పద్మావతి,గద్వాల కు పోటీ చేసిన అభ్యర్థులు శివా రెడ్డి, రాజగోపాల్,మహిళ మోర్చా నాయకులు సమత, శోభారాణి,తదితరులు ఉన్నారు..


శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేర్లకు ధృవపత్రాలు అందచేస్తున్న వస్తున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

## శిక్షణ పూర్తిచేసుకున్న సర్వేయర్లకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

**సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ, సెప్టెంబర్ 01 (ప్రభాత ఉదయం): జిల్లా లో శిక్షణ పూర్తిచేసుకున్న 48 మంది సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ హల్ లో సర్వేయర్ గా శిక్షణ పొంది అర్హత సాధించిన సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు అదనపు కలెక్టర్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, సర్వే శాఖ ఎడి మన్యం కొండ , సర్వేయర్లు పాల్గొన్నారు.

## వినాయకుని నిమజ్జనం చేస్తుండగా హిమాయత్ సాగర్‌లో కాలు జారీ ఓ యువకుడు మృతి


సాయి కుమార్

బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం): గుడిమల్కాపూర్‌కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ సాయికుమార్ ఆదివారం స్నేహితుడు సోమేశ్ సింగ్‌తో కలసి తమ ఇంట్లో పెట్టుకున్న వినాయకుని హిమాయత్ సాగర్ లో నిమజ్జనం చేయడానికి వచ్చాడు. వాస్తవానికి హిమాయత్ సాగర్ లో వినాయకులను నిమజ్జనం చేయడం నిషేధం. సౌదమ్మ దేవాలయం వైపున సాగర్ లోకి దిగిన సాయికుమార్, సోమేశ్ సింగ్‌లు వినాయకుని నిమజ్జనం చేస్తుండగా సాయికుమార్ (24) కాలు జారీ నీళ్లలో పడిపోయాడు. ఆతని మెట వచ్చిన స్నేహితుడు సోమేశ్ సింగ్ గట్టుపైకి వెళ్లి అటుగా వెళుతున్న వారికి చెప్పగా వారు వచ్చి చూడగా ఎలాంటి ఆచూకి లభించలేదు. సాయికుమార్ మేనమామ కుమారుదు దతీష్ రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. సాయి కుమార్‌కు తండ్రి ప్రభాకర్ లేదు. తల్లి అనారోగ్యంతో బాధపడుతుంది. సాయి కుమార్ మరణంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. సోమవారం సాయి కుమార్ మృతదేహం తేలడంతో పోస్టుమార్టం నిమిత్తం ఉ స్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

**బడి బయట పిల్లలను గుర్తించిన ఎంఈఓ**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1(ప్రభాత ఉదయం) బడిఈ దు పిల్లలను ఏవరైనా పనిలో పెట్టుకుంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కేటిదొడ్డి ఎంఈఓ వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు. సోమవారం కేటిదొడ్డి మండల పరిధిలోని పాగుంట,వెంకటాపురం ముసలదొడ్డి ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ ఆకస్మికంగా సందర్శించారు విద్యార్థుల హాజరును పరిశీలించి విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఉపాధ్యాయులపై అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయ బృందం పత్తిచేనులో పని చేస్తున్న పిల్లలను గుర్తించారు. సుమారు పది మంది విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థుల ను సీడ్ పత్తికి పంపిస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపించాలని ఎంఈఓ సూచించారు. బడి బయట పిల్లలందరినీ తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలని సూచించినట్లు తెలిపారు. ఎంఇఓ తో పాటు సీ ఆర్ పి యుగంధర్ ప్రధానోపాధ్యాయులు రవి, రఘు, శ్వేత, సునీత ఉన్నారు.



## వాగ్దానాలను అమలు చేయండి.. లేదా గద్దె దిగిపోండి

కొత్తకోట, సెప్టెంబర్ 1(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయండి లేదా గద్దె దిగిపోండని బిజెపి కొత్తకోట మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారం లోకి రావడం కొరకు అనేక వాగ్దానాలు చేసిందని, ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ కొత్తకోట మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని సంపూర్ణంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు.మహిళలకు 2500 ఇవ్వాలని, రైతులకు ఎకరానికి 15000 ఇవ్వాలని, కౌలు రైతులకు ఎకరానికి 15000 చెల్లించాలని, వ్యవసాయ కూలీలకు 12000 అందించాలని, రెండువేల పెన్షన్లు 4000 పెంచి ఇవ్వాలని, వికలాంగుల పెన్షన్లు 6000 ఇవ్వాలని, అర్హులందరికీ ఉచితంగా ఇంటి స్థలాలను కేటాయించాలన్నారు. విద్యార్థులకు 5 లక్షల రుణ సహాయం ఇప్పించాలని అదేవిధంగా నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలని ప్లే కార్డ్స్ లను ప్రదర్శించి స్థానిక కొత్తకోట చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.కొత్తకోట పట్టణ మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాసరెడ్డి, చీర్ల నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులతోపాటు భూత అధ్యక్షులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రగతి నగర్ వన్‌లో వెలసిన గణపతికి ఘనంగా పూజలు

**2000 మందికి అన్నదానం నిర్వహించిన ప్రగతి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు**

**విఘ్నాలను దూరం చేసి విజయాలను దరి చేర్చేవాడు వినాయకుడు**

**జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం) మొదటి పూజ అందుకునే విఘ్నేశ్వరుడు విఘ్నాలను దూరం చేసి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు ఆహ్వానం మేరకు జగద్గిరిగుట్ట సిఐ నరసింహా, సబ్ ఇన్స్పెక్టర్ శివాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని అన్నారు. అందుకే ఆయనను విఘ్నేశ్వరుడు అంటారు. ఎంతోమంది దేవుళ్ళు ఉ న్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆది దేవుడిగా కొలుస్తారు. సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు దిలీప్ కుమార్ గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, పంతం వెంకటేశ్వర్లు, రవికుమార్ యాదవ్, వాణి, అనిత శ్రీనివాస్ ముదిరాజ్, రవికుమార్ యాదవ్, బాలరాజు, పవన్ కుమార్ యాదవ్, యూత్ కమిటీ సభ్యులు అఖిల్ వర్ధన్, కపిష్, సుజిత్, కిరణ్, సూర్య తేజ్, తరుణ్, సాయి సుజన్, సాత్విక్, జీవన్, ఆదిత్య, మహిళా భక్తులు వాణి, అనిత, స్వాతి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



1) వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్న శ్రీనివాసరెడ్డి

2) సీనియర్ జర్నలిస్ట్ జయసింహారెడ్డి పరిమళ దంపతులను సన్మానించిన కమిటీ ప్రతినిధులు



## రూ.2 లక్షల 51 పలికిన మేపుల్ హైట్స్ లడ్డు

కర్నూలు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1(ప్రభాత ఉ దయం) కర్నూలు బాలాజీ నగర్ లో ఉన్న మాపుల్ హైట్స్ వినాయకుడి నిమజ్జనం సోమవారం ఘనంగా జరిగింది. గణేష్ మండపం నిర్వాహకులు ఉదయం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన కమిటీ అర్ధరాత్రి దాటిన తరువాత కే సి కెనాల్ లో వినాయకుడిని నిమజ్జనం చేశారు. అయిదు రోజులు నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. ఉట్టి కొట్టడం ఘనంగా నిర్వహించారు. అంతక ముందు నిర్వహించిన లడ్డు వేలం ఉత్కంఠ లేపింది. చివరగా 104 ఫ్లాట్ ఓనర్ ఏ ఎస్ ఐ సారెడ్డి తిమ్మారెడ్డి 2 లక్షల 51 రూపాయలకు లడ్డూను దక్కించుకున్నాడు. 304 ఫ్లాట్ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి చెరుకు గడలు, స్వామి వారి పంచ 3వేల 600 రూపాయలకు దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మూలమల్ల పరిమళ జయసింహ రెడ్డి పరిమళ దంపతులను తిమ్మారెడ్డి, మురళీ సన్మానించారు.

# నార్మ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలి


సభ లో మాట్లాడుతున్న డాక్టర్ గురుబచన్ సింగ్


అవార్డులు అందుకున్న శాస్త్రవేత్తలు, ఉద్యోగులు

### డాక్టర్ గురుబచన్ సింగ్

బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) ను అంతర్జాతీయ స్థాయికి పెంచాల్సిన అవసరం ఉందని అగ్రికల్చరల్ సైంటిస్ట్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎఎస్ఆర్ బి) విశ్రాంత ఛైర్మన్ డాక్టర్ గురుబచన్ సింగ్ అన్నారు. అందుకోసం ప్రపంచంలోని ప్రముఖ పరిశోధన సంస్థలు, విశ్వవిద్యాలయాల సహకారం తీసుకోవాలన్నారు. నార్మ్ 50వ స్వర్ణోత్సవ వ్యవస్థాపక దినోత్సవాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ గురుబచన్ సింగ్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో చేరిన శాస్త్రవేత్తలకు 50 సం వత్సరాలుగా శిక్షణ ఇస్తు అనేక పరిశోధనలకు కేంద్ర బిందువుగా నిలిచిన రాజేంద్రనగర్ లోని నార్మ్ వ్యవసాయ రంగంలో చేపడుతున్న సామర్థ్య నిర్మాణం, విధాన పత్రాల రూపకల్పన లో తీసుకుంటున్న నిర్ణయాలు గొప్పవన్నారు. అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ లో పీజీ కోర్సుల ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దుతూ, గ్రామీణ ప్రాంతాలలో వారి ద్వారా రైతులకు, రైతు కూలీలు, మహిళా రైతులకు చేపడుతున్న ప్రోత్సాహాలను అభినందించారు. నార్మ్ లో చేపడుతున్న ఫోకార్స్ కార్యక్రమంలో ఐపీఎస్, ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అకాడమీలలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాల మాదిరిగా యువ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాలన్నారు. నెల రోజుల పాటు అంతర్జాతీయ పరిశోధన సంస్థలను సంద ర్శించి అక్కడ జరిగే కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాబార్డు మాజీ చైర్మన్ డాక్టర్ గోవిందరాజులు చింతల మాట్లాడుతూ, నార్మ్ దేశంలోని అనేక పరిశోధన సంస్థలకు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండటం సంతోషకరమన్నారు. స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో భారతదేశాన్ని మూడవ స్థానానికి తీసుకురావడంలో నార్మ్ వంటి సంస్థలు కీలక పాత్ర పోషించాయని ఆయన అన్నారు. పరిశోధన, విస్తరణ కార్యక్రమాలకు భారత్ లో అందిస్తున్న ప్రోత్సాహం అద్భుతం అన్నారు. వ్యవసాయ రుణం 2004-05లో రూ. 56వేల కోట్లు ఉండగా, 2025 నాటికి రెండు లక్షల కోట్లకు చేరుకుందన్నారు. పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. జ్ఞానప్రకాశ్ మాట్లాడుతూ, దేశంలో పెరుగుతున్న జనాభ ఆహార అవసరాలను వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న వారు తీర్చడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. దేశ వ్యవసాయ రంగానికి కావాల్సిన సమర్థులైన శాస్త్రవేత్తలను తీర్చిదిద్దడంలో నార్మ్ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (హెచ్ఎర్డీ) అగ్రి ఎడ్యుకేషన్ డివిజన్ డాక్టర్ సీమ జగ్గీ మాట్లాడుతూ, నార్మ్ జాతీయ స్థాయిలో తన పరిశోధన కార్యక్రమాలను విస్తరించి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుందన్నారు. ఫోకార్స్ శిక్షణలో ఉన్న యువ శాస్త్రవేత్తలలో దేశం కోసం పనిచేసే స్ఫూర్తిని నింపాలన్నారు. కార్యక్రమంలో నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, డాక్టర్ వి.రామసుబ్రమణియన్ తదితరులు పాల్గొన్నారు.

**పలువురికి అవార్డులు :**

నార్మ్ స్వర్ణోత్సవ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉత్తమ శాస్త్రవేత్తలుగా డాక్టర్ ఆర్ వెంకట కుమార్, డాక్టర్ ఎన్ ఎ విజయ్ అవినాశిలింగం, ఉత్తమ మహిళా శాస్త్రవేత్తగా డాక్టర్ బి.నిర్మల, జి.రాజిరెడ్డి, టి.వాణిశ్రీ, సోహల్ అహ్మద్ ఖాన్, ధర్మేంద్ర ప్రతాప్ సింగ్ గౌతమ్, ఎస్ఎన్ రసూల్, వి.సరోజ, పి.హిందుజా, టి.ఇంద్రాదేవి, డాక్టర్ ఎం.జగదీశ్, పిల్లి సౌమ్య భార్గవి, రిశాబ్ బిస్వాస్, డాక్టర్ రామసుబ్రమనియన్, డాక్టర్ జె రేణుక. ఎం.కె శ్యాంసన్. పిట్టల శ్రీనివాస్ తో పాటు వివిధ విభాగాలకు చెందిన పలువురికి బహుమతులను అందజేశారు.

# చిన్నపిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠాను అరెస్టు చేసిన చందానగర్ పోలీసులు

### ఆరుగురు చిన్నారులను రక్షించడంతోపాటు ఐదు లక్షల నగదు స్వాధీనం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 1 ( ప్రభాత ఉదయం) రైల్వే స్టేషన్ బస్సు స్టాపు సమీపంలో నివాసం ఉంటూ భిక్షాటన చేసుకుంటూ జీవించే వలస జీవుల పిల్లల్ని లక్ష్యంగా చేసుకొని చిన్నారులను అపహరించకపోయి విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో 6 మంది చిన్నారులను చెర నుండి విడిపించారు. భిక్షాటన చేసుకుంటూ రోడ్డు పక్కన నివాసముండే నిరుపేదలైతే పోలీసులు కూడా పెద్దగా పట్టించుకోవాలని ఆలోచనతో చిన్న పిల్లలను కిడ్నాప్ చేయడానికి ఐదుగురు ముఠాగా ఏర్పడ్డారు. కిడ్నాప్ చేసిన పిల్లలను పిల్లలు లేని వారికి విక్రయిస్తున్నారని మాదాపూర్ డిసిపి వినీత్ తెలిపారు. గచ్చిబౌలిలోని డిసీపీ కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ ముఠా సభ్యులు హైదరాబాద్, సైబరాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఐదు సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పిల్లలను కిడ్నాప్ చేస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను చందా నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు. ఆగస్టు 26న లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నివాసముంటున్న అఖిల్(5) తప్పిపోయాడని మహిళ ఫిర్యాదు చేసింది. స్థానికంగా ఎంత వెతికినా బాలుడి ఆచూకీ లభించక పోవడంతో తల్లి ఫిర్యాదు ఆధారంగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. గతంలో కూడ ఇలాంటి కేసు నమోదు కావడంతో దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువుకు చెందిన ఆయుర్వేద (వనమూలికలు) మందులు విక్రయించుకుని చిలుకూరు రాజు, మహమ్మద్ ఆసిఫ్, సిద్దిపేటలో నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్న రిజ్వానా, నరసింహారెడ్డి, బాలరాజు ముఠాగా ఏర్పడి పిల్లలను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్నట్లు చెప్పారు. రైల్వే స్టేషన్లు ఏకాంత ప్రదేశాల చుట్టుపక్కల ప్రదేశాలను రాజు పరిశీలించి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలను నిందితుడు గుర్తిస్తాడు. కొన్ని రోజులు పరిశీలించిన తరువాత పిల్లలను కిడ్నాప్ చేసి ముఠా సభ్యులైన మహమ్మద్ ఆసిఫ్ రిజ్వానా ద్వారా పిల్లలు అవసరం ఉన్న తల్లిదండ్రులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. చిలుకూరు రాజు గత ఐదు సంవత్సరా క్రితం కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి ఒక ఆడ శిశు వును కిడ్నాప్ చేసి 42 వేలకు విక్రయించడం జరిగింది. కిడ్నప్ ల ద్వారా సులువుగా డబ్బులు రావడంతో అప్పటి నుండి ముఠాగా ఏర్పాడి ఇలాంటి నేరాలను కొనసాగిస్తున్నారని వినిత్ చెప్పారు. మొహమ్మద్ ఆసిఫ్ సిద్దిపేటలో నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్న రిజ్వానా ద్వారా పిల్లలు లేని తల్లిదండ్రులకు కిడ్నాప్ చేయబడిన పిల్లలను విక్రయించేవారు. రక్షించబడిన ఆరుగురు పిల్లలను ఉమెన్ అండ్ చైల్డ్ అధికారులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.

1.అఖిల్ (5) 7 లక్షలకు 2.అరుణ్ ( 2) లక్షా 50వేలకు 3.అమ్ములు 8 నెలలు బాలికను మూడు లక్షల 70 వేలకు 4. లాస్య (5) రెండు లక్షల 50 వేలు విక్రయించారని ఇద్దరి తల్లిదండ్రులను గుర్తించాల్సిందన్నారు. 5. ఆదివిక్ (2) రెండు లక్షల 50వేలకు ప్రియా (1) రెండు లక్షలకు విక్రయించినట్లు గుర్తించామన్నారు. నిందితుల నుండిఐదు లక్షల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్, చందనగర్ సీఐ విజయ్, డిఐ భాస్కర్ తో పాటు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, దర్యాప్తు బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిడ్నాప్ చేసిన సిబ్బందిని డిసిపి అభినందించారు అనంతరం. పోలీసు గుర్తించిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాదాపూర్ డిసిపి వినీత్ ఇతర అధికారులు


కిడ్నాప్ గురైన నిఖిల్ నితల్లి తల్లి కప్పగిస్తున్న పోలీసులు.

# కాటేదాన్ టి ఎన్జీవోస్ కాలనీ ఏపీజే అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుడి పూజలు


విఘ్నేశ్వరుడి పూజల పాల్గొన్న ప్రేమ్ గౌడ్ ను సన్మానిస్తున్న కృష్ణారెడ్డి


గణనాథుడి పూజలో పాల్గొన్న స్థానిక యువకులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 1(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీ లోగల ఏపీజే అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడి పూజలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం మండపం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీ.ప్రేమ్ గౌడ్, స్థానిక యువకులు వి. ప్రవీణ్ రెడ్డి, బి. కృష్ణా రెడ్డి, కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాపిడ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా విగ్నేశ్వరుని నిమజ్జనం

### వేలంపాటలో రూ. 51 వేలకు లడ్డును దక్కించుకున్న హారతి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ సి బ్లాక్ రోడ్ నెంబర్ 19 లో రాపిడ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. హెూరాహెూరీగా జరిగిన లడ్డు వేలం పాటలో రూ. 51 వేలకు హారతి దక్కించుకున్నాడు. అనంతరం డప్పు వాయిద్యాలతో హారతి ఇంటి వరకు కాలనీ ప్రజలందరూ గణపతి పప్పా మోరియా అంటూ వారి ఇంటి వరకు సాగనంపారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్య, రత్న, సుమలత రెడ్డి, పవిత్ర, అర్చన, హేమ, లక్ష్మి, రాణి, విద్య, స్వాతి, సౌజన్య, సింధు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ విఘ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్న విద్యుత్ శాఖ అధికారులు

# శ్రీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో ఉండాలి: ఏ డి ఈ రమేష్

శంషాబాద్, సెప్టెంబర్ 1(ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలోని వివేకానంద కాలనీలో హిందూ వికాస్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడి పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం వరసిద్ధి వినాయకుని పూజ కార్యక్రమం ఆరవ రోజు బాలబాలికలచే కూచిపూడి నాట్యం, కళాకారులచే , భక్తి సంకీర్తలతో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధులుగా శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ రమేష్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఈ రమేష్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో శంషాబాద్ ఏఈ షేక్ బాషా, షాపూర్ ఏఈ సురేష్ రెడ్డి, గగన్ పహాడ్ ఏఈ రవీందర్, కాటేదాన్ ఏ ఈ ప్రవీణ్,విద్యుత్ ఉద్యోగ 1104 యూనియన్ నాయకుడు లక్ష్మీనారాయణ గౌడ్ , కాంట్రాక్టర్ వాసుదేవ రెడ్డి, అకౌంట్స్ సిబ్బంది కమలాకర్ , ఎల్ ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 750 మంది పాల్గొన్నారు.



# వైడబ్ల్యూఏ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించిన మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం) వినాయక నవరాత్రుల్లో భాగంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ పరిధిలోని వైడబ్ల్యూఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్) అధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సోమవారం ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైడబ్ల్యూఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్)సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, శ్రీనివాస్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో 42% బీసీ బిల్లును ప్రవేశపెట్టడం హర్షనీయం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం)అసెంబ్లీ సాక్షిగా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి సితక్క ఆ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయం అని అన్నారు. గతంలో ఉన్నటువంటి రిజర్వేషన్లు యాభై శాతం మించకూడదనే నిబంధన జీవోను రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కి ఆమోదం కోసం పంపడం ఇది బిసి ప్రజలకు హర్శించదగ్గ విషయమన్నారు. బిసిలకు స్థానిక సంస్థల్లో రాబోయే ఎన్నికల్లో 42% కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించడంతో ప్రతిపక్ష పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా ఉందని, చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్షాలు కూడా స్థానిక సంస్థల్లో 42% ప్రకటించి ఎన్నికలో పోటీచేయలని జిల్లా గణేష్ అన్నారు.

# వినాయక నవరాత్రులు, నిమజ్జనోత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

## ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వినాయక నవరాత్రులు, నిమజ్జనోత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కోరారు. మైలార్దేవుపల్లి డివిజన్ మార్కండేయనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాధుని మండపం లో సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం, పూజలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వినాయక నవరాత్రులు భజనలు, కీర్తనలతో నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జన ఊరేగింపు సైతం సకాలంలో పూర్తి చేసుకుని ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజేంద్రనగర్ పత్తికుంట, మైలార్దేవుపల్లి పల్లెచెరువు, మీరాలు చెరువు పరిసరాలలో వినాయక నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



రాజేంద్రనగర్ పోచమ్మ వీధి లో వినాయక భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

### రాజేంద్రనగర్ పోచమ్మ వీధి లో వినాయక భజనలు:

రాజేంద్రనగర్ పోచమ్మ వీధిలో సోమవారం సాయంత్రం వినాయక మండపం ఆవరణలో భజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భజన కళాకారుడు మన్నె మహాత్మారావ్, ఎం రాంబాబు యాదవ్ తదితరులు పాటలు పాడి భక్తులను అలరింప చేశారు. కార్యక్రమంలో పేర్లగుడెం శివరాం తదితరులు పాల్గొన్నారు.



మార్కండేయ నగర్‌లో జరిగిన అన్న దానం, పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్శిటీ టీచింగ్ అసోసియేషన్ (తూటా) అధ్యక్షునిగా నియమితులైన డాక్టర్ బి. సాయిక్రిష్ణ నిఖిల్ ను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం నాయకులు నాగులపల్లి సంగారెడ్డి, సాయికిరణ్, తరుణ్ రెడ్డి, చికిల్ రెడ్డి, సోని తదితరులు పాల్గొన్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

## ఉప్పర్‌పల్లిలోని రాజేంద్రనగర్ కోర్టుకు వెళ్లే దారిని బాగు చేయాలి: హెమా జిల్లోజు

బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం): ఉప్పర్‌పల్లిలో గల రాజేంద్రనగర్ కోర్టులకు వెళ్లే దారి అధ్వాన్నంగా ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకురాలు హెమ జిల్లోజు అన్నారు. ఈ దారిలో ఎప్పుడు డ్రైనేజీ పొంగి పారుతుందన్నారు. ప్రతి రోజు కోర్టుకు వచ్చే ప్రజలకు, అధికారులతో పాటు స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న చోట నైనా రోడ్లు బాగుండేలా చూడాలన్నారు.



కోర్టుకు వెళ్ళే దారి ఇలానేనా అని చూపుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు హేమ జిల్లోజు

## శ్రీశైలం డ్యాం సందర్శించిన హైదర్ గూడ వాసులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 1 ( ప్రభాత ఉదయం) గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలం డ్యాం పరవాళ్ళు తొక్కుతుండటంతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడెం చెందిన నాయకులు సందర్శించి తిలకించారు. శ్రీశైలం డ్యాం పూర్తిస్థాయిలో నుండి భారీ వరద నీటి తో నాగార్జునసాగర్ కు పరవళ్ళు తొక్కుతోంది. హైదర్గూడ చెందిన నాయకులు మేడం రామేశ్వరరావు, వనం నరసింహ, సనివెల్లి చంద్రశేఖర్ రెడ్డి, సోమవారం రాజ్ కుమార్, ఏ కృష్ణారెడ్డి లో డ్యామును సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు.





## చెట్టును డీ కొట్టిన ఆటో, డ్రైవర్‌కు గాయాలు

**బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం): శివరాం పల్లి నుంచి బొగ్గు లోడ్ తో బుద్వేల్ వైపు వస్తున్న ఆటో డ్రైవర్ పవన్ కుమార్ కు సోమవారం సాయంత్రం ఫిట్స్ రావడంతో డ్రైవర్ చెట్టుకు డీ కొట్టాడు. ఈ ప్రమాదంలో పవన్ కుమార్ కు తలకు గాయాలైనాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు డ్రైవర్ ను ఆసుపత్రికి తరలించారు**

# శివరాంపల్లి విద్యుత్ కార్యాలయంలో భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడి పూజలు



గణనాథుడికి పూజలు చేస్తున్న డి ఈ రత్నాకర్ రావు



వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న ఏడిఈ ఈశ్వర్ ప్రసాద్



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

### భక్తులకు అన్నదాన కార్యక్రమం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 1 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో గల విద్యుత్ కార్యాలయంలో సిబ్బంది నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడి పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన విఘ్నేశ్వరుడి పూజల్లో డిఈ రత్నాకర్ రావు, ఏడీఈ ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనివాస్, రవీందర్, ప్రవీణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇ రత్నాకర్ రావు మాట్లాడుతూ.. శ్రీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రతి ఏడాది విద్యుత్తు సిఎస్ సి సిబ్బంది సత్యనారాయణ రెడ్డి, సందీప్ రెడ్డి నేతృత్వం వహించి వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.



రోబోను వైస్ చాన్సలర్‌కు చూపుతున్న విద్యార్థులు

## 15 వ్యవసాయ ఆధారిత ఆంకుర సంస్థలకు వ్యవసాయ వర్శిటీ గుర్తింపు పత్రాలు జారీ

### ఆకు కూరల సాగుకు రోబోల తోడ్పాటు

### మానవ రహిత వ్యవసాయ లక్ష్య సాధనలో తొలి అడుగు

బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్ లో సోమవారం 15 వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలకు గుర్తింపు పత్రాలను ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అందజేశారు. ఈ సంస్థలు వ్యవసాయ వర్శిటీ అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్ లో విజయవంతంగా సాంకేతిక శిక్షణ ను పూర్తి చేసుకున్నాయి. అగ్రి హబ్ తరపున ఇప్పటి వరకు 150 అంకుర సం స్థలకు నాబార్డ్ సహాయంతో తోడ్పాటు నందించామని ప్రొఫెసర్ జానయ్య తెలిపారు.

కూరగాయల సాగులో మానవ ప్రమేయం తగ్గించి రైతులకు తోడ్పాటునందించేందుకు ఇంజనీరిం గ్ విద్యార్థులు ఆవిష్కరించిన రోబో ను అల్దాస్ జానయ్య ఈ కార్యక్రమంలో లాంఛనంగా ప్రారం భించారు. గ్రామీణ యువత, అభ్యుదయ రైతులకు చేయూతనందించే కార్యక్రమంలో బాగంగా నాబార్డ్ ఆర్థిక సహకారాన్ని అరుగురికి అందజేశారు. మరో రెండు ఆంకుర సంస్థలకు ఒక్కొక్కదానికి రూ.40లక్షల చొప్పున ఆర్థిక సహాయం వర్శిటీ అగ్రి హబ్ ద్వారా అందజేశారు. 2047 నాటికి భారత దేశాన్ని వికసిత్ భారత్ గా రూపొందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నాయని అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ వికసిత్ భారత్ సాధనలో వ్యవసాయ నిధి కీలకపాత్ర అని ఆయన స్పష్టం చేశారు. దేశ సంపద మూలాలు ఈ నాటికి గ్రామీణ భారతంలో వ్యవసాయ రంగంలోనే కేంద్రీకృతమై ఉన్నందున ఈ రంగాలకు పెద్ద పీట వేసి వ్యవసాయంతో పాటు వ్యవసాయ పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలను పెద్ద ఎత్తున ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా నాబార్డ్ డీజీఎం దీప్తి. వీ హబ్ ప్రతినిది సీత, వ్యవసాయ వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, అగ్రి హబ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్లు, వివిధ అంకుర సంస్థల ప్రతనిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 3,4,8,9,10 తేదీలలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు రెండవ విడత సంయుక్త కౌన్సిలింగ్

బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం, పీవీ నర్సింహ్మారావు వెటర్నరీ విశ్వవిద్యాలయాల పరిధిలోని వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య అనుబంధ డిగ్రీ కోర్సులలో ప్రవేశాల కోసం ఈ నెల 3,4,8,9,10 తేదీలలో రెండవ విడత సంయుక్త కౌన్సిలింగ్ నిర్వహిసు న్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు కౌన్సిలింగ్ ప్రారంభమౌతుందన్నారు. ఇతర వివరాలకు www.pjtau .edu.in లో చూడవచ్చన్నారు.

## పార్కు చేసిన కారులో నుంచి నగదు చోరీ

బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం) : పార్కింగ్ చేసిన కారు అద్దాలు పగులగొట్టి రూ. 4.79లక్షలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. అత్తాపూర్ లో గల బల్కపేట ఎల్లమ్మ వైన్స్ ను ఆదివారం రాత్రి మూసివేసిన దేవదాస్ గౌడ్, రాజలింగం గౌడ్ ను తమ స్విఫ్ట్ కారును హైదర్‌రీడ పిల్లర్ నెంబర్ 143 వద్ద ఉన్న గోల్డెన్ ప్యాలెస్ హెూటల్ సమీపంలో సర్వీస్ రోడ్డులో ఆపి టీ త్రాగడానికి వెళ్లారు. తరిగి వచ్చే సరికి కారు అద్దాలు పగులగొట్టి వెనుక సీట్లో బ్యాగులో పెట్టిన రూ. 4. 79లక్షలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గమనించిన బాదితులు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



పోలీస్ స్టేషన్‌లో రుద్రకుమార్

## సీఐటీయు నాయకుడు జె.రుద్రకుమార్ ముందస్తు అరెస్ట్

బుద్వేల్, సెప్టెంబరు 1 (ప్రభాత ఉదయం) : ఆశా వర్కర్లకు నెలకు రూ. 18వేలు ఫిక్సెడ్ వేతనం చెల్లించానే డిమాండ్ తో సోమవారం నగరంలో నిరసన కార్యక్రమం నేపథ్యంలో శివరాంపల్లి లో నివాసం ఉండే సీఐటీయు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ ను అత్తాపూర్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రుద్రకుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన అంటే అరెస్టు లా అని ప్రశ్రించారు. ఎన్నికల మెనిఫెస్టోలో ఆశావర్కర్లకు నెలకు రూ.18వేల ఫిక్స్ వేతనం ఇస్తామని కాంగ్రెస్ పెట్టిందని, అధికారంలోకి వచ్చాక ఆ వేతనాన్ని అమలు చేయాలంటే అరెస్టులు చేస్తున్నారన్నారు. తెల్లవారుజామున 4గం టలకు పై అంతస్థులో ఉండే తనను వచ్చి ఆరెస్ట్ చేశారని, స్నానం చేసి వస్తానన్నా ఒప్పుకోలేదన్నారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా. ఎక్కడ ఉన్నామని ఆయన ప్రశ్నిం చారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608